ಒಟ್ಟು ಪ್ರಶ್ನೆಗಳ ಸಂಖ್ಯೆ : 26 ]
Total No. of Questions : 26 ]

[ ಒಟ್ಟು ಮುದ್ರಿತ ಪುಟಗಳ ಸಂಖ್ಯೆ : 4
[ Total No. of Printed Pages : 4

**ಸಂಕೇತ ಸಂಖ್ಯೆ : 102-L (NS)**
**Code No. : 102-L (NS)**

# ಡಿ.ಇಡಿ. ಪ್ರಥಮ ವರ್ಷ
# D.Ed. FIRST YEAR

## ಶಿಕ್ಷಣ
## EDUCATION

# ಮೂಲ ಪರಿಕಲ್ಪನೆಗಳ ಪರಿಚಯ
# INTRODUCTION TO BASIC CONCEPTS

(తెలుగు భాషాంతర)
(Telugu Versions)

**(ಹೊಸ ಪಠ್ಯವಸ್ತು)**
**(New Syllabus)**

ದಿನಾಂಕ : 03. 01. 2020 ]
Date : 03. 01. 2020 ]
ಸಮಯ : ಬೆಳಗ್ಗೆ 10.00 ರಿಂದ ಮಧ್ಯಾಹ್ನ 1.00 ರವರೆಗೆ ]
Time : 10.00 A.M. to 1.00 P.M. ]

[ ಗರಿಷ್ಠ ಅಂಕಗಳು : 60
[ Max. Marks : 60

*ಅಭ್ಯರ್ಥಿಯ ನೋಂದಣಿ ಸಂಖ್ಯೆ*
*Register Number of the Candidate*

**భాగము - I**

కింది ప్రతి ప్రశ్నకు నాలుగు పర్యాయ జవాబులివ్వడమెనది. ఏదేని సరెన ఒక జవాబును మాత్రం ఎన్నుకుని రాయండి. ప్రశ్నలన్నియూ తప్పనిసరి : 10 × 1 = 10

1. విద్య అంటె అనగా మానవ వ్యక్తిత్వంలోని అన్ని మితీయాలలో అభివృద్ధి చేసే ప్రక్రియ. అని నిర్వచించిన వారు

   (A) జాన్ డూయి

   (B) వివేకానంద

   (C) ఉపాధ్యాయుల విద్యాప్రణాళిక

   (D) జాతీయ ఉపాధ్యాయ విద్యా పరిషత్

2. వివిధ జ్ఞానాలకు సంబంధించి ఈ కింది ఏ నిర్వచనాలు సరైనవి ?

    I. పరికల్పనాత్మక జ్ఞానం అనగా మన జీవితాన్ని సాగించుటకు అవసరమైన నైపుణ్యాల అభ్యసనం.

    II. మెటా-కాగ్నిటివ్ జ్ఞానం అనగా మనదైన అవగాహనను తెలుసుకోడానికి సంబంధించినది.

    III. విధానాత్మక జ్ఞానం అనగా ఒక విషయాన్ని మూల పరికల్పనలు మరియు సూత్రాలను గ్రహించుటయే

*వీటిలో :*

(A) I మరియు II సరి          (B) II మరియు III సరి

(C) II మాత్రమే సరి          (D) III మాత్రమే సరి

3. భారతదేశం పిల్లలకు ప్రాథమిక హక్కులు కల్గించుటలో తన బాధ్యతను చూపింది అనితెలిపెడి అంశం ఏదనగా

    I. శిశు మరణాల రేటు తగ్గుముఖం

    II. పిల్లలు జీవించియుండుటలో తగ్గు ముఖం

    III. సాక్షరత వేగం పెరుగుట

    IV. బడిమానే పిల్లల సంఖ్యలో గణణీయమైన పెరగుదల

*వీటిలో :*

(A) I మరియు III సరి          (B) II మరియు III సరి

(C) II మరియు IV సరి          (D) I మరియు II సరి

4. పాఠశాల పరిసరంలో సామాజికీకరణం యొక్క ప్రముఖ అంశం

(A) ఉపాధ్యాయ-ప్రధానోపాధ్యాయ సంబంధం

(B) ఉపాధ్యాయ-విద్యార్థి సంబంధం

(C) ఉపాధ్యాయ-పోషకుల సంబంధం

(D) విద్యార్థి-పోషకుల సంబంధం

5. ప్రాథమిక క్రియంలో తార్కికతను అలవరచుకుని దానిని అమూర్త సన్నివేశాలలో ఉపయోగించెడి బౌద్ధిక దశ

(A) మూర్త కార్యాల దశ          (B) కార్యపూర్వ దశ

(C) సంవేదనాగతి దశ          (D) నియత కార్య దశ

6. పిల్లలు గుంపులో ఉన్నాసరే, తను స్వంత కృత్యాలలో లీనమగు క్రీడ

(A) సర్దుబాటు ఆట          (B) సమానాంతర ఆట

(C) ఏకాంగి ఆట          (D) స్పర్ధాత్మక ఆట

7. పరిశోధనల ప్రకారం మొత్తం జనసంఖ్యలో 70 శాతం అభ్యసనార్థుల దీనిద్వారా నేర్చుకునేవారే అయివుంటారు.

(A) ఆలకించుట          (B) వాసన

(C) వీక్షణ          (D) స్పర్శ

8. షెడ్యూల్డు కులాలు మరియు షెడ్యూల్డ్ తెగల పిల్లల విద్యను మరింత కలగివుండేటట్లు చేయటానికి ఉపాధ్యాయులు
   (A) పిల్లల ఆత్మస్థైర్యం మరియు వ్యక్తిత్వాన్ని ఉత్తమ పరచుట ఇందుకె ప్రజ్ఞాపూర్వక శ్రమవహించుట
   (B) తరగతిలో ముందువరుసలో వారిని కూర్చోబెట్టుట
   (C) మూర్తవస్తువులను ఎక్కువగా ఉపయోగించుట
   (D) స్వార్యాజ్ఞానపు అభ్యసనకు ప్రోత్సాహం చేయుట
9. భాషా అల్ప సంఖ్యాకులకు మాతృభాషా మాధ్యమంలో ప్రాథమిక విద్యను అభ్యసించడానికి వీలుకల్పించిన రాజ్యాంగపు నిబంధన
   (A) నిబంధన 21(A) (B) నిబంధన 350(A)
   (C) నిబంధన 51(A) (D) నిబంధన 28
10. ప్రాథమిక విద్య గురించి జాతీయ విద్యావిధానం 1986 సూచించిన వలయాలు
    I. నమోదుకు సార్వత్రిక అవకాశం కల్పించుట
    II. 14 సం. వయస్సుగల పిల్లల్ని బడిలోనే ఉండునట్లు చేయుట
    III. కనీస అభ్యసనా స్థాయి చేరేటట్లు నాణ్యమైన విద్యను కల్పించుట
    IV. పాఠశాల విద్యలో సముదాయపు యాజమాన్యాన్ని కల్గించుట

    *వీటిలో :*
    (A) I మరియు II సరి (B) II మరియు IV సరి
    (C) I, II మరియు III సరి (D) III మరియు IV సరి

## భాగము - II

కింది ఏవేని ఐదు ప్రశ్నలకు జవాబును క్లుప్తంగా అరపేజీకి మించకుండ రాయండి : 5 × 2 = 10

11. డేవిడ్ కోల్బ్‌గారి ప్రకారం అనుభవాత్మక అభ్యసనా సిద్ధాంతం యొక్క ప్రముఖ అంశాలు రాయండి.
12. పరిణామాత్మక బోధనాశాస్త్రం అనగానేమి ?
13. బాల్యావస్థను - గుంపు వయస్సు (గ్యాంగ్ ఏజ్) అని ఎందుకు పిలవబడును ?
14. జోన్ ఆఫ్ ప్రాక్సిమల్ డెవలప్‌మెంట్ ( ZPD ) యొక్క అర్థాన్ని తెల్పండి.
15. కలుపుగోలుకుగల అడ్డంకులను నివారించుటలో అధ్యాపకులుగా మీరు ఉపయోగించెడి నాలుగు మార్గోపాయాలను పట్టీచేయండి.
16. ప్రతిభావంతులైన విద్యార్థుల ఏవేని నాలుగు సాధారణ లక్షణాలను వివరించండి.
17. ఉపాధ్యాయులుగా మీరు ప్రాథమిక కర్తవ్యాల గురించి పిల్లల్లో అవగాహనను ఏలా కల్గించగలరు ?
18. సర్వ శిక్షణ అభియాన్ యొక్క ఏవేని నాలుగు ఉద్దేశాలను తెల్పండి.

## భాగము - III

కింది ప్రతి ప్రశ్నకు పర్యాయ ప్రశ్న ఇవ్వడమైనది వాటిలో **(a)** లేదా **(b)** లలో ఒకదానికి మాత్రం జవాబు రాయండి. జవాబు ఒక పేజీకి మించరాదు : 8 × 5 = 40

19. a) ఒక ప్రబుద్ధుడైన వృత్తినిరత ఉపాధ్యాయుడు కలగివుండాల్సిన ఏవేని ఐదు ఉత్తమ గుణాలను వివరించండి.

లేదా

b) "బడి మరియు సముదాయము ఒకే నాణ్యాపు రెండు ముఖాలు." ఈ నిర్వచనాన్ని వివరించండి.

20\. a) ప్రస్తుత సన్నివేశంలో ఒక విద్యార్థి ఉపాధ్యాయుడిగా మీరు జాతీయ విద్యా ప్రణాళికా చట్రం సూచించిన ఏవేని ఐదు విద్యా గమ్యాలను ఎలా అనుష్ఠానపరచగలరు ?

లేదా

b) సమూహ మాధ్యమాలను - పిల్లల సామాజీకరణకు ఎలా ఉపయోగించుకుంటారు ?

21\. a) విద్యా సమాజ శాస్త్రపు ఏవేని ఐదు వ్యాప్తిలను సంక్షిప్తంగా వివరించండి.

లేదా

b) అభ్యసనను అనుకూలించుటలో సంప్రదాయబద్ధమైన మరియు కలుపుగోలు విధానాల నడుమ తేడాలను వివరించండి.

22\. a) మనిషి ప్రాథమికంగా సామాజిక జీవి మరియు తాను నేర్చుకున్నదంతయూ సామాజిక సందర్భాలలోనే. మూల్యాంకనం చేయండి.

లేదా

b) ఏ ఐదు కొలమానాల ద్వారా కుటుంబాన్ని సామాజికీకరణం యొక్క మొదటి సంస్థ అని పరిగణించెదరు ?

23\. a) స్పర్శా అభ్యసనార్థులకు మరియు వీక్షణా అభ్యసనార్థులకు మీ తరగతిలో అభ్యసనను ఎలా అనుకూలించెదరు ?

లేదా

b) అధ్యాపకులు నిర్వహించెడి పాత్రల గతం ఆట యొక్క విద్యా చిక్కులను (సమస్యలను) వివరించండి.

24\. a) "తప్పులు-పిల్లల ఆలోచనలను అర్థంచేసుకొనుటకు కిటికీలు" ఈ నిర్వచనాన్ని విశ్లేషించండి.

లేదా

b) అభ్యసము ప్రక్రియ మరియు ఉత్పాదన కూడా ఎలా ? విశ్లేషించండి.

25\. a) "విద్యా ప్రణాళిక మరియు విద్యాశాస్త్రం ప్రతికూల పరిస్థితిగల పిల్లలు దూరంగావుండడానికి కారణమైనది." విశ్లేషించండి.

లేదా

b) భౌతిక సమస్యలు వైకల్యంగల పిల్లలపై మరింత పరిణామం కల్గించును. విశ్లేషించండి.

26\. a) మీ పాఠశాలలో రిజర్వేషన్ ప్రయోజనాలను సరైన విద్యార్థులకు అందేలా చేయుటకు మీరు చేపట్టదగు ఐదు చర్చలను పట్టీచేయండి.

లేదా

b) పిల్లలకు ప్రాథమిక హక్కులను ఎలా పరిచయంచేయగలరు. ? సరైన ఐదు అంశాలతో వివరించండి.